క్లుప్తంగా

నేడు 19వ వార్డులో మన ఊరు మన శివన్న

దర్శి: మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మన ఊరు మన శివన్న కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని ఆయన కార్యాలయ ప్రతినిధి సందిరెడ్డి నరేంద్ర రెడ్డి తెలిపారు. సాయంత్రం 4 గంటల నుంచి దొనకొండ పట్టణంలో ఎన్నికల ప్రచారం జరుగుతుందన్నారు. జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పాల్గొంటారని తెలిపారు. వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు విజయవంతం చేయాలని కోరారు.

ఘనంగా సిగ్నల్ కోర్ డే



సిగ్నల్ కోర్ డేలో పాల్గొన్న మాజీ సైనికులు, సైనికులు

బేస్తవారిపేట: కంభంలోని మాజీ సైనికుల సంక్షేమ సంఘం కార్యాలయంలో 114వ సిగ్నల్ కోర్ డే కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. సిగ్నల్ కోర్ సైనికులు, మాజీ సైనికులు ఒకరిని ఒకరు పరిచయం చేసుకున్నారు. సీనియర్ సిగ్నల్ కోర్ మాజీ సైనికులను శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు సహకరించాలని కోరారు.

గిద్దలూరులో..

గిద్దలూరు పీఆర్ కాలనీలోని సంజీవిని అనాథ వృద్ధాశ్రమంలో సిగ్నల్ కోర్ డే సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వృద్ధులు, పిల్లలకు పండ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. అనాథాశ్రమం నిర్వహణకు సహకారం ఇస్తామని పలువురు మాజీ సైనికులు తెలిపారు.

ఏపీపీఆర్ఎంఈఏ కమిటీ ఎన్నిక



నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ సభ్యులు

పొదిలి రూరల్: పొదిలి, కొనకనమిట్ల, మర్రిపూడి మండలాల(పొదిలి సమితి యూనిట్) ఏపీ పంచాయతీరాజ్ మినిస్ట్రీస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నలతిమ్మ శ్రీనివాసులురెడ్డి ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో యూనిట్ ఎన్నిక నిర్వహించారు. ఉపాధ్యక్షుడిగా జి.శ్యామ్ దినేష్, ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ షకూర్, సంయుక్త కార్యదర్శిగా ఎం.సరస్వతి, కోశాధికారి కె.రవిశంకర్, కౌన్సిలర్లుగా ఎస్కే జిందేష్ మదార్‌వలి, ఎం.వెంకటరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అసోసియేషన్‌ను ఉద్యోగులు సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఒంగోలుకు చెందిన అబ్దుల్ రహీమ్, విద్యాసాగర్‌రెడ్డి ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు.

శ్రీపాతాళనాగేశ్వరస్వామికి రథం బహూకరణ

గిద్దలూరు రూరల్: పట్టణంలోని పురాతనమైన ఆలయం శ్రీపాతాళనాగేశ్వరస్వామి ఆలయానికి ఆలయ ధర్మకర్త మండలి నిర్వాహకులు శివాపురం ఆంజనేయులు రూ.13 లక్షల విలువ గల రథాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ



నూతన ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠిస్తున్న దృశ్యం

కొనకనమిట్ల: మండలంలోని సలనూతల గాజులపల్లి గ్రామంలో గంగా పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ, నాగేంద్రస్వామి శిఖర, కలశ, ఆదిత్య నవగ్రహ దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రతిష్ఠ మహోత్సవ క్రతువులను ఆగమ పండితుడు జేఎల్ కుమార్‌శర్మ పర్యవేక్షించారు. ధ్వజస్తంభ దాత దాత ముప్పా వెంకటరెడ్డి, ఈశ్వరి దంపతులను గ్రామస్తులు సన్మానించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని నైవేద్యాలు సమర్పించారు. పూర్ణాహుతి, శాంతి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తుల సహకారంతో భక్తులకు అన్నసంతర్పణ చేశారు.

టీడీపీ నేతల ప్రచారం అవాస్తవం

- కౌన్సిలర్ దొడ్డా భాగ్యలక్ష్మి

మార్కాపురం: మార్కాపురం పట్టణంలోని 8వ వార్డులో ఎవరూ టీడీపీలో చేరలేదని వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ దొడ్డా భాగ్యలక్ష్మి ఆదివారం ఓ ప్రకటనలో స్పష్టం చేశారు. శనివారం తమ వార్డులో కొంత మంది వైఎస్సార్ సీపీ కార్యకర్తలు టీడీపీలో చేరినట్లుగా ఆ పార్టీ నాయకులు చేస్తున్న ప్రచారంలో ఎటువంటి నిజం లేదని చెప్పారు. టీడీపీ నేతల దుష్ప్రచారాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి ఒక్కరూ సంతృప్తిగా ఉన్నారని కౌన్సిలర్ పేర్కొన్నారు.

పేదల కష్టాలు తెలిసిన సీఎం



హోసన్న మందిరం ప్రార్థనల్లో పాల్గొన్న నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్

యర్రగొండపాలెం: దేవుడి ఆశీస్సులతో, జగనన్న ఆదేశాల మేరకు నియోజకవర్గ ప్రజలకు సేవలు అందించటానికి వచ్చానని, నన్ను ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ కోరారు. ఆదివారం స్థానిక హోసన్న మందిరంలో ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పేద ప్రజల కష్టాలు తెలిసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కుల, మత, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, రాష్ట్రం ప్రజలకు ఇంకా మెరుగైన సంక్షేమం అమలు పరిచే దిశలో ఆయన ఉన్నారన్నారు. జగనన్నను మరో సారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత తమ అందిరిపై ఉందని, జరగబోయే ఎన్నికల్లో ఆయనతో పాటు తనను ఆశీర్వదించి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పాస్టర్ మోషే వారి గెలుపు కోసం ప్రత్యేక ప్రార్థన చేశారు. హోసన్న మందిరంలో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్న వారిలో వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, మండల పార్టీ అధ్యక్షుడు కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పి.రాములు నాయక్, బలిజ సంఘం నాయకుడు మిడత నరసింహరావు, సర్పంచ్ ఆర్. అరుణాబాయి, నాయకులు ఏకుల ముసలా రెడ్డి, ఎస్.వెంకటరెడ్డి, వై.వెంకటేశ్వరరెడ్డి, కందూరి గురుప్రసాద్ పాల్గొన్నారు.

పుల్లలచెరువు: మండల సీనియర్ వైఎస్సార్ సీపీ నాయకుడు, పుల్లలచెరువు పీఏసీఎస్ డైరెక్టర్ కె. జానకిరఘును ఆదివారం వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే గంగవరంలో వైఎస్సార్ సీపీ నాయకుడు జానారెడ్డి వారి తండ్రి దశదిన కర్మకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండల పార్టీ కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ రాములు,ఆంజనేయులు వాసు వెళ్లి పరామర్శించారు.



జానకి రఘును పరామర్శిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్

నేను ఉన్నా నీళ్ల భయం వద్దు

పుల్లలచెరువు: పుల్లలచెరువు మండలంలోని పలు గ్రామాల ప్రజలు నీళ్ల భయం వద్దు నేను ఉన్నా మీ సమస్యలను పరిష్కరిస్తా అని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ తాటిపర్తి చంద్రశేఖర్ భరోసా ఇస్తున్నారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో చంద్రశేఖర్ తన సొంత నిధులతో నీటి తోలకం చేపట్టారు. ప్రభుత్వం కొన్ని కారణాలతో నీటిని తోలడం ఆపివేయడంతో పలు గ్రామాల ప్రజలు చంద్రశేఖర్ దృష్టికి సమస్య తీసుకొచ్చారు. స్పందించిన ఆయన తన సొంత నిధులతో నీటితోలకం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని నీటి సమస్య రాకుడదని, ప్రజలు నీటి ఇబ్బందులు పడకూడదని, ప్రభుత్వ ఆదేశాలు వచ్చే సరికి తానుతన సొంత నిధులతో నీటిని సరఫరా చేస్తానన్నారు. ఈ విషయం ప్రజలు గమనించాలన్నారు. పలు గ్రామాల్లో నీటి సమస్యను పరిష్కారానికి కృషి చేసిన చంద్రశేఖర్‌ను ప్రజలు అభినందిస్తున్నారు.



కొమరోలులో చంద్రశేఖర్ సొంత నిధులతో నీటిని సరఫరా చేస్తున్న దృశ్యం

చర్చిలో ఎమ్మెల్యే కేపీ ప్రత్యేక ప్రార్థనలు



చర్చిలో ప్రార్థనలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

గిద్దలూరు రూరల్: పట్టణంలోని నంద్యాల రోడ్డులో గల సీఎస్ఐ చర్చిలో గిద్దలూరు నియోజకవర్గం సమన్వయకర్త మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గిద్దలూరు నియోజకవర్గానికి సమన్వయకర్తగా నియమించిన సందర్భంగా ఆయన క్రైస్తవ సోదరులను కలిసి చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరుల సమస్యలు పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట నగర పంచాయతీ వైస్ చైర్మన్ ఆర్‌డీ రామక్రిష్ణ, ఎంపీపీ కడప లక్ష్మి, మాజీ ఎంపీపీ కడప వంశీధర రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు పూలి రామక్రిష్ణారెడ్డి, క్రిష్ణారెడ్డి, రాచర్ల ఎస్సై కృష్ణపావని, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ జవాన్‌కు ఘన నివాళి



ఆర్మీజవాన్ వెంకటరాజు మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కందూరు నాగార్జున్ రెడ్డి

రాచర్ల: మండలంలోని సోమిదేవిపల్లె గ్రామానికి చెందిన బత్తుల వెంకటరాజు (41) కోల్‌కతాలో ఆర్మీలో సుభేదార్‌గా విధులు నిర్వహిస్తున్న సమయంలో గుండెపోటు రావడంతో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. ఆదివారం వెంకటరాజు మృతదేహాన్ని కోల్‌కతా నుంచి స్వగ్రామం సోమిదేవిపల్లె గ్రామానికి తీసుకుని వచ్చారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మార్కాపురం ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ సమన్వయకర్త కందూరు నాగార్జున రెడ్డి ఆదివారం సోమిదేవిపల్లెలోని గుండెపోటుతో మృతి చెందిన బత్తుల వెంకటరాజు ఆర్మీజవాన్ ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆర్మీ జవాన్ కుటుంబ సభ్యులకు కొంత సమయం మట్లాడి ఓదార్చారు. సోమిదేవిపల్లె సర్పంచ్ రేగలగడ్డ రమాదేవి, మండల అధ్యక్షుడు యేలం మురళి, గిద్దలూరు మండల జేఏసీ కన్వీనర్ ఓబుల్‌రావు, వైఎస్సార్ సీపీ నాయకులు సూర పాండురంగారెడ్డి, వాణి రాంభూపాల్ రెడ్డి, రాచర్ల ఎస్సై జి.కృష్ణపావని తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనలో ప్రభుత్వం



మెటీరియల్ అందజేస్తున్న బహుజన ఉద్యోగుల సంఘం నాయకులు

కురిచేడు: బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 250 అడుగుల కాంస్య విగ్రహాన్ని రాష్ట్ర నడిబొడ్డున నిలిపి అంబేడ్కర్ ఆశయ సాధనలో ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు నిరూపించిందని బహుజన ఉద్యోగుల సంఘం దర్శి నియోజక వర్గ కన్వీనరు అట్లూరి రామారావు పేర్కొన్నారు. మండలంలోని ఎస్సీ, బీసీ హాస్టల్లో పదో తరగతి చదువుతున్న బడుగు, బలహీనవర్గాల విద్యార్థులకు ఆదివారం దాత మన్నెం జాన్‌కిడ్స్ సహకారంతో పరీక్షల సామగ్రిని అందజేశారు. ఈసందర్భంగా బీసీ హాస్టల్‌లో జి. నిమ్మయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. గత 20 సంవత్సరాలుగా నియోజకవర్గంలో బడుగు, బలహీనవర్గాల ఉద్యోగుల, విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివి ఉన్నతులుగా ఎదగాలని, అంబేడ్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు. ఏఐటీయూసీ నాయకులు జూపల్లి కోటేశ్వరరావు, ఏఐటీయూసీ దర్శి మండల బాధ్యులు కె. కోటేశ్వరరావు, ఇట్లా వెంకటేశ్వర్లు, ఎస్సీ హాస్టల్ వార్డెన్ రామకృష్ణారెడ్డి, బీసీ హాస్టల్ వార్డెన్ ముల్లా అహమ్మద్ పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకారంలో అమ్మవారు



ప్రత్యేక అలంకారంలో పోలేరమ్మ తల్లి



ప్రత్యేక అలంకరణలో కోటా సత్యమాంబదేవి



ప్రత్యేక అలంకరణలో స్వామివారు

తర్లుపాడు: మండలంలోని కేతగుడిపిలో ఉన్న గంగాపార్వతీ సమేత కేదారేశ్వరస్వామి ఆలయంలో ఉన్న వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారికి ఆదివారం అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. స్వామి అమ్మవార్లకు పంచామృతాభిషేకం, క్షీరాభిషేకం చేశారు. పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకుని దోషపరిహార పూజలు చేశారు.

కోటా సత్యమాంబదేవికి ప్రత్యేక పూజలు

బేస్తవారిపేట: మండలంలోని గొట్టమిండ్ల కోటా సత్యమాంబదేవి, బేస్తవారిపేట, పాపాయిపల్లె గ్రామాల్లోని పోలేరమ్మ ఆలయాల్లో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కోటా సత్యమాంబదేవి ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారికి అర్చనలు, సహస్రనామ, కుంకుమపూజలు, అఖండహారతి పూజలు చేశారు. పలు గ్రామాల భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు.

అల్లూరి పోలేరమ్మకు పూజలు

మార్కాపురం టౌన్: మార్కాపురం పట్టణ శివారులోని అల్లూరి పోలేరమ్మ ఆలయంలో భక్తులు ఆదివారం పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. ఆలయ అర్చకుడు వెంకటేశ్వర్లు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, అభిషేకాలు, కుంకుమార్చన చేశారు. భక్తులు ఆలయ ప్రాంగణంలో పొంగళ్లు పెట్టి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఆలయ ఈవో చెన్నకేశవరెడ్డి, చైర్మన్, ధర్మకర్తలు, సిబ్బంది శ్రీధర్‌రెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ముద్దసానమ్మ అమ్మవారికి పూజలు

మార్కాపురం రూరల్: మండలంలోని జమ్మనపల్లిలో వెలసిన ముద్దసానమ్మ అమ్మవారి దేవస్థానంలో ఆదివారం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించారు. ఆలయ కమిటీ సభ్యులు అన్నసంతర్పణ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మేడా శ్రీనివాసులు, సముద్రాల రమేష్, ఎ.రామకృష్ణ, కె.మధు, జి.కృష్ణ, జి.రామకృష్ణ తదితరులు ఉన్నారు.

హనుమంత వాహనంపై కళ్యాణ వెంకటేశ్వర స్వామి



హనుమంత వాహనంపై స్వామివారు

మార్కాపురం రూరల్: మార్కాపురం పట్టణ శివారులోని గుండ్లకమ్మ నదీ తీరాన కొలువై ఉన్న శ్రీలక్ష్మీ పద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఆదివారం ఉదయం విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారు హనుమంత వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అధ్యక్షుడు చక్కా మాలకొండ నరసింహారావు, కార్యదర్శి ఊటుకూరి రామకృష్ణ, కోశాధికారి పాదర్తి శ్రీనివాసరావు, అదనపు కార్యదర్శి రాచమడుగు శ్రీనివాసులు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



స్వామివారికి అభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

గొట్లగట్టులో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



ఎస్సీ కాలనీలో పనులు ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ

కొనకనమిట్ల: మండలంలోని గొట్లగట్టు ఎస్సీ కాలనీలో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను జెడ్పీటీసీ సభ్యుడు అక్కిదాసరి ఏడుకొండలు, ఉప సర్పంచ్ గాడి కోనేటిరెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు గోనుగుంట్ల శ్రీనివాసులు, ఉప్పుటూరి పెదవెంకటయ్య, సచివాలయ కన్వీనర్ ఎస్.వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు తాతిరెడ్డి చినవెంకటరెడ్డి సహకారంతో గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ.20 లక్షలు మంజూరయ్యాయని, హరిజన కాలనీలోని మెయిన్ బజారు, అనుకు పెదగురవయ్య బజారులో సీసీ రోడ్లు నిర్మిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ఉడుముల కాశిరెడ్డి, వార్డు సభ్యులు ఎం.కమలయ్య, చినకాశయ్య, ఎస్సీ సెల్ నాయకులు పసల చెన్నకేశవులు, దారా నాగేశ్వరరావు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ గీత పాల్గొన్నారు. మండలంలోని నాయుడుపేటలో గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ.10 లక్షలతో సీసీ రోడ్డు పూర్తి చేసినట్లు ఉప సర్పంచ్ గాడి కోనేటిరెడ్డి తెలిపారు.

వరిగడ్డి వామి దగ్ధం

కొనకనమిట్ల: మండలంలోని గొట్లగట్టు గ్రామంలో ఆదివారం ప్రమాదవశాత్తు వరిగడ్డి వామి దగ్ధమైంది. గ్రామానికి చెందిన రావుల పెదవెంకటేశ్వర్లు ఇటీవల పశువుల మేత కోసం రూ.20 వేలు వెచ్చించి వరిగడ్డి కొని ఇంటి సమీపంలో వామి వేసుకున్నారు. ఆదివారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు మంటలు అంటుకోవడంతో వరిగడ్డి మొత్తం కాలిపోయింది. కనిగిరి నుంచి అగ్ని మాపక శకటం వచ్చి మంటలు ఆర్పింది.

నూతన ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠిస్తున్న దృశ్యం



గ్రామోత్సవానికి బయలుదేరిన నూతన విగ్రహాలు



గ్రామోత్సవానికి బయలుదేరిన జీవధ్వజ స్తంభం

కురిచేడు: స్థానిక దర్శి రోడ్డులోని శ్రీ మద్విరాట్‌పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రతిష్ఠ ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం యంత్రాభిషేకం, శ్రీ చక్రార్చన, అష్టలక్ష్మి కుంకుమార్చనలు, క్షీరాధివాసం నిర్వహించారు. నూతన విగ్రహాలు,కలశాలు,గ్రామోత్సవం జరిగింది.భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

32 మద్యం బాటిళ్ల స్వాధీనం

బేస్తవారిపేట: మండలంలోని జేబీకే పురంలో అక్రమంగా మద్యం అమ్ముతున్నారనే సమాచారం అందడంతో ఎస్సై బి. నరసింహారావు ఆదివారం తనిఖీలు నిర్వహించారు. అక్రమంగా మద్యం అమ్ముతున్న ఒకరిని అరెస్ట్ చేశారు. 32 క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. గ్రామాల్లో అక్రమంగా మద్యం అమ్ముతున్న, నాటుసారా తయారు చేస్తున్న, పేకాట ఆడుతున్న వ్యక్తుల సమాచారం అందించాలని ఎస్సై గ్రామస్తులను కోరారు.

26 మద్యం సీసాలు స్వాధీనం

మార్కాపురం: పట్టణ శివారులోని మార్కెట్ యార్డు వద్ద ఓ వ్యక్తి నుంచి 26 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్టు పట్టణ ఎస్సై అబ్దుల్ రెహమాన్ తెలిపారు. పెద్దారవీడు మండలం సుంకేసుల గ్రామానికి చెందిన శ్రీరాం వివిధ మద్యం షాపుల్లో మద్యం బాటిళ్లు కొని గ్రామానికి తీసుకెళ్తుండగా స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. నిందితుడిని కోర్టులో హాజరుపరచనున్నట్లు ఎస్సై చెప్పారు.

పార్టీ విజయానికి కృషి చేయండి

- వైఎస్సార్ సీపీ నేతలతో ఎమ్మెల్యే అన్నా రాంబాబు



ఎమ్మెల్యే రాంబాబును సన్మానిస్తున్న షంషేర్, బద్రీ తదితరులు

మార్కాపురం: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మార్కాపురం నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేయాలని ఆ పార్టీ నేతలను మార్కాపురం ఇన్‌చార్జి, ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు కోరారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మార్కాపురం నుంచి బరిలోకి దిగుతున్నానని, అఖండ విజయం సాధించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఆదివారం సాయంత్రం మార్కాపురంలోని జవహర్‌నగర్ కాలనీలో ఎమ్మెల్యే రాంబాబును ఆయన స్వగృహంలో ఏఎంసీ చైర్మన్ మీర్జా షంషేర్ ఆలీబేగ్, రాష్ట్ర ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ డైరెక్టర్ మేడా బద్రీనాథ్, ఏఎంసీ డైరెక్టర్ పీఎల్‌పీ యాదవ్, మార్కాపురం ఎంపీపీ అరుణా చెంచిరెడ్డి, తర్లుపాడు మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మురారి వెంకటేశ్వర్లు, వార్డు ఇన్‌చార్జి ఉత్తమ్‌కుమార్ కలిసి మాట్లాడారు. పార్టీ విజయానికి అనుసరించాల్సిన వ్యూహాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే రాంబాబు వారితో మాట్లాడారు. అనంతరం నాయకులంతా కలిసి ఎమ్మెల్యేను సన్మానించారు.

సంక్షేమ లబ్ధిని ప్రజలకు వివరించండి

- సోషల్‌మీడియా కన్వీనర్లతో ఎమ్మెల్యే అన్నా రాంబాబు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాంబాబు

మార్కాపురం టౌన్: ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా ప్రతినిధులకు ఆ పార్టీ మార్కాపురం ఇన్‌చార్జి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు సూచించారు. ఆదివారం మార్కాపురంలోని జవహర్‌నగర్ కాలనీలో ఉన్న తన నివాసంలో సోషల్‌మీడియా ప్రతినిధుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్ ఆదేశాల మేరకు మార్కాపురం నియోజకవర్గం నుంచి బరిలోకి దిగుతున్నానని, తన గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. వైఎస్సార్ సీపీ సోషల్‌మీడియా సైన్యాన్ని చూసి ప్రతిపక్షాలు భయపడుతున్నాయన్నారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మీర్జా షంషేర్ ఆలీ బేగ్, ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ డైరెక్టర్ మేడా బద్రీనాథ్, డైరెక్టర్ పీఎల్‌పీ యాదవ్, సోషల్‌మీడియా ప్రతినిధులు వాసుదేవరెడ్డి, ఎల్.శేఖర్, యల్లారెడ్డి, నాలి రజనీతోపాటు తర్లుపాడు, కొనకనమిట్ల, పొదిలి మండలాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ కార్యాలయం ప్రారంభం



సమావేశంలో మాట్లాడుతున్న రమణారెడ్డి

దొనకొండ: స్థానిక డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన వైఎస్సార్ సీపీ కార్యాలయాన్ని మండల మాజీ కన్వీనర్ కాకర్ల క్రిష్ణారెడ్డి పర్యవేక్షణలో మండల వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి కాపా రమణారెడ్డి ఆదివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పూజారి మణికంఠ పూజలు జరిపించి తీర్థ ప్రసాదాలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా రమణారెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ మనమంతా వైఎస్సార్ సీపీ కుటుంబమని, ఏమైనా లోపాలు ఉంటే సరి చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మన శివన్న దర్శి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారని, మీ అందరూ సహకరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మాజీ కన్వీనర్ క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ 2024లో మన శివన్నకు గతంలో మెజార్టీ కన్నా ఎక్కువ తీసుకురావాలని తెలిపారు. ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి మాట్లాడుతూ మన శివన్న గెలుపునకు సమష్టిగా పని చేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు.

నేడు మన దొనకొండకు మన శివన్న

మన దొనకొండకు మన శివన్న కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన రానున్నారని, మాజీ కన్వీనర్ కాకర్ల క్రిష్ణారెడ్డి తెలిపారు. ముందుగా బస్టాండ్ సెంటర్ నుంచి కార్యక్రమం ప్రారంభమవుతుందని, దొనకొండ మొత్తం ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారన్నారు. ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, మాజీ కన్వీనర్ కాకర్ల క్రిష్ణారెడ్డి, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, కొంగలేటి గ్రేస్‌రత్నకుమారి దేవానంద్, వైస్ ఎంపీపీ మిట్టా కోటిరెడ్డి, బత్తుల వెంకటసుబ్బయ్య యాదవ్, గొంగటి మహేష్‌రెడ్డి, తమ్మనేని సుబ్బారెడ్డి, కాలూరి రమణయ్య, పాతకోట కోటిరెడ్డి, ఐలూరి శ్రీనివాసరెడ్డి, జొన్నకూటి సుబ్బారెడ్డి, చీరాల ఇశ్రాయేలు, గుంటు పోలయ్య, ద్వారకచెర్ల చెంచిరెడ్డి, గుమ్మా వెంకటేశ్వర్లు, దగ్గుల వెంకటేశ్వరరెడ్డి, కోట్ల వెంకటరమణారెడ్డి, షేక్ గఫార్, ముజాయిద్, సైరాబాను, గుంటు అమ్మాజీ అజయ్, తాళ్లూరి లక్ష్మీ నగేష్, నూనె రామచంద్రారెడ్డి, గఫార్, వీరపనేని చెన్నయ్య, విప్పర్ల సుబ్బయ్య, గుడిపాటి నాసరయ్య, రాచగొర్ల బోడయ్య, పిల్లి ఓబులరెడ్డి, ఎస్‌పీ శ్రీను, శంకర్, షేక్.యూనుస్, అయూబ్, వెత్రి అంజిరెడ్డి, పాపారావు పాల్గొన్నారు.